ఒత్తిడికి గురికావొద్దు..!

- పది విద్యార్థులకు ప్రత్యేక అవగాహన
- లక్ష్యం ఎంచుకొని ముందుకు సాగాలి
- సదస్సుల్లో అధికారులు, ప్రజాప్రతినిధుల సూచనలు

పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పరీక్షలపై భయం వీడాలని సూచించారు. లక్ష్యం ఎంచుకొని చదవాలని, ఒత్తిడికి గురికావొద్దు అని హితబోధ చేశారు. పక్కా ప్రణాళికలతో ముందుకు సాగాలన్నారు.

నస్పూర్: విద్యార్థులు తమ భవిష్యత్ నిర్దేశిత లక్ష్యాలు సాధించాలంటే చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ కమిషనర్ సతీశ్ తెలిపారు. నస్పూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం పదో తరగతి విద్యార్థులకు లక్ష్యాల సాధనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు మున్సిపల్ కమిషనర్ సతీశ్, సీసీసీ నస్పూర్ ఎస్సై రవికుమార్, మెడికల్ ఆఫీసర్ సమత హాజరై తమ అనుభవాలను వివరిస్తూ, ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేమనపల్లి: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల వద్ద 9, 10వ తరగతి విద్యార్థులకు శనివారం కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. తహసీల్దార్ రమేశ్, ఎంపీఓ బాపురావు విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో వైద్యాధికారి రాజేష్, ఏపీఎం ఉమారాణి, వ్యవసాయాధికారి వీరన్న, పాఠశాల హెచ్ఎం శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఆర్ఐ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి: విద్యార్థి దశ నుంచే ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని ఆ లక్ష్య సాధన కోసం చదువు కొనసాగించాలని నోడల్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా పరిషత్ దేవులవాడ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో పడమటింటి కృష్ణమూర్తి జ్ఞాపకార్థం పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను శ్యామ్ అందించగా విద్యార్థులకు పంపిణీ చేశారు. హెచ్ఎం శ్రీనివాసరావు, డీఈ బద్రీనాథ్, ఏఈవో శేఖర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మండలంలోని దొనబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు హన్మాండ్లు ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. ఎంపీవో శ్రీనివాసరెడ్డి, హాజీపూర్ మండల వ్యవసాయాధికారి మార్గం రజిత, మండల పశువైద్యాధికారిణి సరిత, పీహెచ్‌సీ వైద్యాధికారిణి లహరి విద్యార్థులకు పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి, లక్ష్యాలు ఎలా చేరాలనే అంశాలపై అవగాహన కల్పించారు.

చెన్నూర్‌రూరల్: విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని ఎంఈవో కె.రాధాకృష్ణమూర్తి సూచించారు. కిష్టంపేటలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. తహసీల్దార్ మల్లిఖార్జున్, ఎంపీడీవో మోహన్, అంగ్రాజ్‌పల్లి పీహెచ్‌సీ వైద్యుడు కృష్ణతేజ, ఎంపీవో అజ్మత్ అలీ, ఈజీఎస్ ఏపీవో గంగాభవాని, హెచ్ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



లక్సెట్టిపేట: మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ రాహుల్

విద్యార్థులు భయం వీడాలి

లక్సెట్టిపేట: విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికావొద్దని అడిషనల్ కలెక్టర్ రాహుల్ అన్నారు. స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో శనివారం పదో తరగతి విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రేరణ సదస్సు అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. రాబోవు వార్షిక పరీక్షలకు మంచిగా ప్రిపేర్ కావాలని, ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. పరీక్షలంటే భయాన్ని వీడాలని, పరీక్షల సమయంలో మన నైపుణ్యాన్ని ప్రదర్శించాలని తెలిపా రు. అనంతరం పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి యాదయ్య, డీఎల్పీ వో ధర్మరాణి, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, ఎంపీవో ప్రసాద్, కోఆర్డినేటర్లు సత్యనారాయణ, దామోదర్, సైకాలజిస్టు మహిపాల్ పాల్గొన్నారు.



దండేపల్లి: మండలంలోని ద్వారక జెడ్పీ ఉన్నత పాఠశాలలో 9, 10తరగతులు చదివే విద్యార్థులకు కెరీర్‌కు సంబంధించిన పలు విషయాలను ఎంపీవో శ్రీనివాస్, ఏవో అంజిత్‌కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సతీష్‌తో పాటు వివిధ శాఖల అధికారులు వివరించారు. హెచ్ఎం చిన నర్సయ్య, సీఆర్పీ సురేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జన్నారం: విద్యార్థి దశ నుంచే లక్ష్యం ఎంచుకుని ఆ దిశగా చదువుకుంటూ ముందుకు సాగాలని తహసీల్దార్ రాజ మనోహర్‌రెడ్డి, ఎంపీడీవో శశికళ పేర్కొన్నారు. మండలంలోని కలమడుగులో కెరీర్ గైడ్‌లైన్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో విజయ్‌కుమార్, పాఠశాల హెచ్ఎం కట్ట రాజమౌళి, రెండో ఎస్సై మృత్యుంజ సర్కార్, ఏవో సంగీత, వైద్యాధికారి ఉమా శ్రీ, ఏపీవో రవీందర్, ఎంపీవో రమేశ్, ఈసీ విలాస్, గ్రామ ప్రత్యేక అధికారి సతీశ్, కార్యదర్శి సతీశ్ తదితరులు పాల్గొన్నారు.


కోటపల్లి: మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు


నస్పూర్: మాట్లాడుతున్న కమిషనర్ సతీశ్


వేమనపల్లి: మాట్లాడుతున్న ఎంపీవో బాపురావు


మంచిర్యాలరూరల్(హాజీపూర్): మాట్లాడుతున్న ఎంపీవో శ్రీనివాసరెడ్డి


చెన్నూర్‌రూరల్: మాట్లాడుతున్న ఎంఈవో

క్లుప్తంగా

బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం


కమిషనర్‌ను సన్మానిస్తున్న కౌన్సిలర్లు

బెల్లంపల్లిరూరల్: బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన గోపు మల్లారెడ్డికి ఘన సన్మానం చేశారు. మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో శనివారం పలువురు కౌన్సిలర్లు కమిషనర్ మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. వార్డులలో నెలకొన్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. బెల్లంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రమేష్, చంద్రశేఖర్, అప్సర్, నాయకులు రమేష్, మురళి, వాసు, శ్రీనివాస్, మధు, మంగమూర్తి, సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

ఎస్వో టు డైరెక్టర్(పీపీ) నాగేశ్వరరావుకు...

మందమర్రిరూరల్: ఈ నెల ఉద్యోగ విరమణ పొందనున్న సింగరేణి ఎస్వో టు డైరెక్టర్ (పీపీ) నాగేశ్వరరావును శనివారం ఏరియాలోని జీఎం ఆఫీస్‌లో ఏరియా జీఎం మనోహర్, ఏరియా అధికారులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. నాగేశ్వరరావు మందమర్రి ఏరియాలో తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఏరియా ఎస్వోటు జీఎం రాజేశ్వరరెడ్డి, పర్సనల్ మేనేజర్ శ్యాం సుందర్ అధికారులు ఉన్నారు.

కోడ్ రాకముందే సమస్యలు పరిష్కరించాలి

దండేపల్లి: లోక్‌సభ ఎన్నికల కోడ్ వచ్చే లోగా ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రూప్లానాయక్, ప్రకాశ్‌నాయక్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులపై సవతి తల్లి ప్రేమ చూపించిదని, దీంతో సమస్యలు పేరుకు పోయాయాని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులపై సానుబూతితో వ్యవహరించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

కలెక్టర్‌కు ట్రాక్టర్ ఓనర్ల వినతి

నెన్నెల: మండలంలోని ఖర్జీజంగాల్‌పేట ఇసుక రీచ్ నుంచి ఇసుక బెల్లంపల్లికి తరలించేందుకు అనుమతి ఇవ్వాలని శనివారం నందులపల్లి, గన్‌పూర్ ట్రాక్టర్ల ఓనర్లు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. గతంలో ఇదే ఇసుక రీచ్ నుంచి ఆన్‌లైన్‌లో ఇసుక ట్రిప్పులను బెల్లంపల్లికి తరలించి జీవనోపాధి పొందేవారని గత 15రోజులుగా ఇసుక తరలించేందుకు తమ అనుమతులు నిలిపివేశారని విన్నవించారు. కిస్తీలు కట్టుకోలేక, కుటుంబాన్ని పోషించుకోలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామన్నారు. గతంలో మాదిరిగా ఆన్‌లైన్‌లో బెల్లంపల్లికి ఖర్జీ, జంగాల్‌పేట ఇసుక రీచ్ నుంచి ఇసుక తరలించడానికి అనుమతులు ఇవ్వాలని కోరారు.

కోల్ సెక్రటరీని కలిసిన పెర్క శ్యాం

శ్రీరాంపూర్: సెంట్రల్ కోల్ సెక్రెటరీ అమ్రిత్ లాల్ మీనాను, సింగరేణి సీఎండీ యన్ బలరాంను టీపీసీసీ కార్యదర్శి పెర్క శ్యాం కలిశారు. శ్రీరాంపూర్ ఓసీపీ సందర్శించడం కోసం వచ్చిన వారిని శనివారం ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. కొత్త గనులకు అనుమతి ఇచ్చిన ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంకా ఇతర సింగరేణి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైద్యులు, నిర్వాహకులు

మంచిర్యాలటౌన్: మంచిర్యాలకు చెందిన డాక్టర్ కేర్ హోమియోపతి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ నుంచి జిల్లా కేంద్రంలోని గోదావరి తీరంలో ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు డాక్టర్ కేర్ హోమియోపతి వైద్యుడు మల్లేశ్, ఆసుపత్రి మేనేజర్ రజిత అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలు, గోడ ప్రతులను శనివారం విడుదల చేశారు. ఈ అవకాశాన్ని సమ్మక్క, సారక్క జాతరకు వచ్చే భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అబ్దుల్ రహీం, గీట్ల సుమిత్, శ్రీనివాస్, ప్రణయ్, వేదాంతం శ్రీనివాస్, గోవర్ధన్, వెంకటేశ్, రాజు, కవిత, గీత పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి

చెన్నూర్: బీఆర్ అబేంద్కర్ సచివాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడాన్ని నిలిపి వేసి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ మల్లిఖార్జున్‌కు మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజ్ అధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం, తెలంగాణ సాధనకు ఎలాంటి సంబంధం లేని వ్యక్తి విగ్రహం ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం పునరాలోచించి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జోడు శంకర్, జగన్నాధుల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్‌గిల్డా, ఆరీఫ్, మహేందర్, భారతి, చకినారపు రాజేశ్, తగరం ఆశోక్‌లు పాల్గొన్నారు.

కులగణన తీర్మానంపై హర్షం


మాట్లాడుతున్న గుమ్ముల శ్రీనివాస్

పాతమంచిర్యాల: రాష్ట్ర శాసన సభలో శుక్రవారం బీసీ కుల గణనపై తీర్మాణం చేయడాన్ని బీసీ సంఘాల ఐక్యవేదిక స్వాగతిస్తుందని బీసీ సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ అన్నారు. బీసీల చిరకాల వాంఛను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చబోతుందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. బీసీల న్యాయమైన డిమాండ్‌ల పరిష్కారానికి ఉద్యమాలు నడుస్తున్న తరుణంలో తమ డిమాండ్‌లను పరిశీలించాలన్నారు. బీసీ ఫెడరేషన్‌లకు పాలకమండలాలు ఏర్పాటు చేసి చట్టబద్ధత కల్పించాలన్నారు. నామినేటెడ్ పదవులలో బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించే చట్టం చేయాలన్నారు. ఆయన వెంట బీసీ సంఘాల ఐక్యవేదిక నాయకులు శ్రీపతిరాములు, చంద్రగిరి చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

కేజీబీవీకి వాటర్‌ట్యాంక్ అందజేత

కాసిపేట: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలకు శనివారం రూ.12వేల విలువ గల వాటర్ ట్యాంక్‌ను కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రత్నం ప్రదీప్ అందజేశారు. గతంలో పాఠశాలకు వెళ్లినప్పుడు ఉపాధ్యాయులు విద్యార్థులకు వాటర్‌ట్యాంక్ లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలపడంతో వాటర్‌ట్యాంక్ విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు.

ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

బెల్లంపల్లిరూరల్: విద్యార్థులు ఎంప్లాయిమెంట్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవడం ద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి వెంకటరమణ సూచించారు. బెల్లంపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెరీర్ కౌన్సెలింగ్ అండ్ గైడెన్స్ సెల్ కో–ఆర్డినేటర్ శంకర్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు తమ విద్యార్హతలకు అనుగుణంగా ఎంప్లాయిమెంట్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దీంతో విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించడంలో కీలకమవుతుందన్నారు. చదువుతున్న క్రమంలోనే ఉద్యోగ అన్వేషణ చేపట్టడం ప్రతీ విద్యార్థి అలవర్చుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులు చదువులో ఉన్నతంగా రాణించి, తమ తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేసుకోవాలని సూచించారు. అనంతరం పలు అంశాలపై అవగాహన కల్పించారు. త్వరలోనే కళాశాలలో ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించేందుకు చొరవ తీసుకుంటామని తెలిపారు. అనంతరం వెంకటరమణను కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ ప్రవీణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలత, బెల్లంపల్లి ఎంప్లాయిమెంట్ సిబ్బంది పవన్, ఉపాధ్యాయులు శంకర్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్

యాసంగి పంట సాగుపై అవగాహన


రైతులకు అవగాహన కల్పిస్తున్న ప్రభాకర్ రెడ్డి

లక్సెట్టిపేట: మండలంలోని సూరారం గ్రామ రైతు వేదిక భవనంలో రాబోవు యాసంగి పంట సాగుపై రైతులకు మండల వ్యవసాధికారి చెల్లా ప్రభాకర్ రెడ్డి అవగాహన కల్పించారు. యాసంగి పంటలో సాగు పద్ధతులు చేయాల్సిన సాగు వివరాలను రైతులకు వివరించారు. మొక్కజొన్న చీడ, పీడలపై కాండంతొలిచే పురుగు తెగుళ్లు, అగ్గి తెగుళ్లు, కుళ్లు తెగుళ్లు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి వాడాల్సిన మందులపై వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, ఎఈవో ఇర్ఫాన్, యాస్మిన్ పాల్గొన్నారు.

పన్నులు చెల్లించి సహకరించాలి

- మున్సిపల్ ఛైర్మన్ రావుల ఉప్పలయ్య

మంచిర్యాలటౌన్: మున్సిపాలిటీలోని ప్రజలు సకాలంలో మున్సిపాలిటీకి చెల్లించాల్సిన పన్ను బకాయిలు, ట్రేడ్ లైసెన్సులు, మున్సిపల్ షాపింగ్ కిరాయిలను వెంటనే చెల్లించి, మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ ఛైర్మన్ రావుల ఉప్పలయ్య కోరారు. మున్సిపాలిటీలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నుంచి రూ. 2.12కోట్ల అద్దె బకాయిలు ఉన్నాయని, మున్సిపల్ ఆస్తి పన్ను డిమాండ్ 3కోట్లు కాగా, ఏరియస్ రూ.8కోట్లు మొత్తంగా రూ.11కోట్లు మున్సిపాలిటీకి రావాల్సి ఉండగా, ట్రేడ్ లైసెన్సులు రూ.2కోట్ల వరకు మొత్తంగా రూ.16కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయన్నారు. ఆయా బకాయిలను 15రోజుల్లోపు చెల్లించి, పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. మార్కెట్‌లోని పలు షాపింగ్ భవన యజమానులు ఆస్తి పన్ను రూ.40లక్షలకు పైగా బకాయిలు ఉన్నారని, వారు వెంటనే బకాయిలను చెల్లించాలని కోరారు. 15రోజుల తరువాత బకాయిల చెల్లింపులు జరగని పక్షంలో మున్సిపల్ చట్ట ప్రకారంగా చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు. కౌన్సిలర్లు పన్ను వసూళ్లకు సహకరించాలని, ప్రజలు పన్ను చెల్లింపులకు మినహాయింపును కోరినా, మున్సిపల్ అభివృద్ధి దృష్ట్యా ఎవరికి మినహాయింపు లేదనే విషయాన్ని వారికి వివరించి, పన్నులను చెల్లించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ మహేశ్, మాజీ వైస్ ఛైర్మన్ శంకర్, కౌన్సిలర్లు రాజు, బానేశ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ ఉప్పలయ్య

మహిళలకు ఉపాధి కల్పించేందుకు కుట్టు శిక్షణ

జన్నారం: మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా ఉచిత కుట్టు శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించేందుకు శిక్షణ ఇచ్చినట్లు అవుట్ రిచ్ మ్యాప్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి కెరోలిన్ పేర్కొన్నారు. మండలంలోని బొమ్మెన గ్రామంలో శనివారం సహృదయ కుట్టుశిక్షణ కేంద్రం ద్వారా గత ఆరు నెలలుగా శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు, ఉచిత కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కుట్టు మిషన్ శిక్షణ పొందడం వల్ల మహిళలకు తమపై తమకు ఉపాధి పై నమ్మకం కలుగుతుందన్నారు. బట్టలు కుట్టుకుని ఉపాధి పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కార్యకర్తలు శ్రీనత, శారద తదితరులు పాల్గొన్నారు.


సర్టిఫికెట్లు అందజేస్తున్న కెరోలిన్

బదిలీ అధికారులకు ఘనంగా వీడ్కోలు


బదిలీపై వెళ్తున్న అధికారులకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తున్న సిబ్బంది

మంచిర్యాలరూరల్(హాజీపూర్): జిల్లా రవాణా శాఖా కార్యాలయం నుంచి బదిలీపై వెళ్తున్న డీటీవో కిష్టయ్య, ఎంవీఐలు గుర్రం వివేకానంద్‌రెడ్డి, ఎనగండ్ల రాహుల్‌కుమార్, జాదవ్ యోగేశ్వర్‌లతో పాటు ఏఎంవీఐలు కొమ్ము శ్రీనివాస్, నల్ల ప్రత్యూషారెడ్డి, శ్రీకాంత్‌లను కార్యాలయ సిబ్బంది శనివారం డీటీవో కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేస్తూ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా డీటీవో కిష్టయ్య, ఎంవీఐ వివేకానంద్ రెడ్డిలు మంచిర్యాల రవాణా శాఖలో అందించిన సేవలను కొనియాడుతూ బదిలీపై వెళ్తున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్‌లో ఉన్నత సేవలు అందిస్తూ పదోన్నతులు పొందాలని కాంక్షించారు. కార్యక్రమంలో డీటీవో కార్యాలయ ఏవో స్వర్ణలత, సీనియర్ జూనియర్ అసిస్టెంట్ వనిత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

భీమారం/చెన్నూర్‌రూరల్/రామకృష్ణాపూర్/మందమర్రిరూరల్/జన్నారం/దండేపల్లి/కాసిపేట/మంచిర్యాలటౌన్/తాండూర్/చెన్నూర్/ వేమనపల్లి/నెన్నెల/కోటపల్లి/మంచిర్యాలరూరల్(హాజీపూర్): మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కే.చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను జిల్లా వ్యాప్తంగా శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కలమడుగులో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరనారాయణ స్వామి, ఆంజనేయ స్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. కేసీఆర్ పేరుతో అర్చన చేయించారు. జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఆధ్వర్యంలో ఆయన నివాసంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని రోగులకు మాజీ ఎమ్మెల్యే పండ్లను పంపిణీ చేశారు. ఆయనతో పాటు మంచిర్యాల మున్సిపల్ మాజీ ఛైర్మన్ పెంట రాజయ్య, డిసిసిబి డైరెక్టర్ ఎర్రం తిరుపతి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాదె సత్యం తదితరులు పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో చెన్నూర్‌లో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మల్లెల దామోదర్‌రెడ్డి, రామకృష్ణాపూర్‌లో బీఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాజరమేష్, పార్టీ పట్టణ అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, మందమర్రిలో జెడ్పీటీసీ వేల్పుల రవి, జన్నారంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భుక్య జాన్సన్‌నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి, దండేపల్లిలో వైస్ ఎంపీపీ అనిల్, పీఏసీఎస్ ఛైర్మన్ లింగన్న, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, కాసిపేటలో గోమాస శ్రీనివాస్, పోషన్న, శివ, మనోహర్, కారుకూరి వెంకటేష్, నరేష్, సతీష్, దేవాపూర్‌లో మండలాధ్యక్షుడు రమణారెడ్డి, హాజీపూర్‌లో మండల అధ్యక్షుడు మొగిళి శ్రీనివాస్, జెడ్పీ కో ఆప్షన్ నహీంపాషా, ఎంపీటీసీ జాడి వెంకటేశ్, భీమారంలో మండల పార్టీ అధ్యక్షుడు కలగూర రాజ్‌కుమార్, తాండూర్‌లో మండల అధ్యక్షుడు సుబ్బ దత్తుమూర్తి, జెడ్పీటీసీ సాలిగామ బానయ్య, ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, వైస్ ఎంపీపీ దాగం నారాయణ, ఎంపీటీసీ మొగిళి శంకర్, చెన్నూర్‌లో వైద్యులు సత్యనారాయణ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నవాజ్, వేమనపల్లిలో పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటేషం, మాజీ ఎంపీపీ పుర్రు వెంకటేష్, నెన్నెలలో మండల అధ్యక్షుడు సాగర్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, ఎంపీటీసీ తిరుపతి, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు నివాసంలో...

కర్పూరి ఠాకూర్‌కు నివాళి

పాతమంచిర్యాల: బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ వర్ధంతిని జిల్లా కేంద్రంలో నాయీబ్రహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సేవా సంఘం పట్టణ గౌరవ అధ్యక్షుడు కొదురుపాక దత్తు, అధ్యక్షుడు విష్ణుక్షుల సదానందం , ప్రధాన కార్యదర్శి చిలువేరు పున్నం, ఉపాధ్యక్షుడు సమ్మెట సత్యనారాయణ, కోశాధికారి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

